# కుక్కల బండి



## మెడిపాటి సుబ్బరామశాస్త్రి

వీథిలో హడావిడ ఎక్కువగా ఉంది.

అయిదేళ్ల శశి వాకిట్లోకి వచ్చి చూచింది:

నలుగు రైదుగురు మనుష్యులు. అటూ ఇటూ పరుగెత్తుతున్నారు.

వీథిలో బండిలో కొన్ని కుక్కలు నాలుకలు జాపుతూ 'కుంయి కుంయి' లాడుతున్నాయి.

అవి బయటకు రావడానికి వీలులేకుండా తలుపులు బిడాయించి ఉన్నాయి.

కాకిరంగు మట్టలాగులు తొడుక్కున్న మ్యునిసిపల్ కార్పొరేషన్ నౌకర్లు మరికొన్ని కుక్కలను పట్టుకోడానికి ప్రయత్నిస్తున్నారు. వీథికుక్కలు కొన్ని తోక ముడిచి పరుగెత్తి వారికందడంలేదు.

శశి యింట్లో పెంచబడే కుక్క, నేనున్నాననట్లుగా, గబగబా వీథిలోకి వచ్చి వాళ్లనుచూసి మొరగడం ప్రారంభించింది.

బయట ఏ శబ్దం విన్నా, చురుకుగా వచ్చి మొరగడం దాని అలవాటు వచ్చినవారు కుక్కలపాలిట యమదూతలని దానికి తెలియదు. అది చాలా సాధుస్వభావం కలది. శశితో ఆడుకుంటూ ఉండేది. ఇంట్లోతినే వస్తువులున్నా, దానికి ప్రత్యేకంవేస్తే తప్ప ముట్టుకొని ఎరుగదు. దానిని చుట్టుముట్టారు వచ్చినవారు.

పారిపోవడానికి వీలులేకుండా, నాల్గుప్రక్కలనుండి కర్రలడ్డంపెట్టారు. ఒకడు మెడమీద కర్రతో అమిదిపట్టాడు. అది అరవడానికి వీలులేకుండా మూతిని ఒకడు నొక్కి పట్టుకున్నాడు.

అది గిజగిజ లాడింది.

ఉత్సాహంతో దానిని బండలోకి లాక్కు వెడుతున్నారు.

శశి ఏడవడం ప్రారంభించింది.

"అమ్మా! కుక్క!" అంది, బిగ్గరగా.

వొడ్లో పని చేసుకుంటున్న తల్లి బయటకు వచ్చింది.

కళ్లారా చూసింది ఆ దృశ్యం.

శశిని పెంచినట్లే చిన్నప్పటినుంచి, ఆమె ఆ కుక్కపిల్లను కూడా కంతలు తేరేటట్లు పెంచింది.

మమకారం పెంచుకుంది.

గొలుమని ఏడ్చేసింది.

ఆ నౌకర్లను బ్రతిమాలింది, విడిచిపెట్టమని.

"ఢ్యూటీ! మేము వదలడానికి వీలులేదు" అన్నారు, వారు.

"మాది, వీథికుక్కకాదు– పెంపుడు కుక్క, అది ఒకళ్ల జోలికిపోదు" అంది.

"మీకు లైసెన్సు ఉందా?" అని, అడిగారు, వారు.

"లేదు"

"పోనీ, దాని మెడలో ఒక 'పటకా' అయినా, కట్టారా– పెంపుడు కుక్క అనే గుర్తుగా ఉండేందుకు!"

"కట్టాము! కాని, మొన్ననే అది ఏకవేసింది."

"అనుభవించండి! మేము మా విధిని నెరవేర్చాలి. అయినా, మీ మగవారినివచ్చి, ఆఫీసులో చెప్పుకోమనండి. వెంటనేవచ్చి, వారేమయినా కనికరిస్తారేమో! మేము మాత్రం–

"కనికరించడానికి వీలులేదా?"

"ఆ అధికారం, మాకులేదు. మేము యమదూతలం. యముడికే ఆ అధికారం!" అంటూ,

# ప్రకటన

## శ్రీశైల మహాక్షేత్రము

శ్రీ దేవి నవరాత్రి మహోత్సవములు 4-10-86 నుండి 12-10-86 వరకు అలంకార మహోత్సవములు శ్రీ అక్షయ నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి అనగా 4-10-86వ తేదీ శనివారము నుండి ఆశ్వయుజ శుద్ధ దశమి అనగా 12-10-86 ఆదివారము వరకు శ్రీ భ్రమరాంబా దేవికి వరుసగా నవ దుర్గాలంకారములు అనగా శ్రీ భ్రమరాంబా దేవి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, స్కందమాత, కూష్మాండదుర్గ కాత్యాయిని, కాళరాత్రి, మహిషాసుర మర్దని మరియు సిద్ధిదాయిని అలంకారములు జరుపబడును.

ఉభయదాతలు రోజుకు రు. 1,116/- లు చెల్లించవలయును

శాశ్వత ఉభయమైనచో రూ. 10,000 లు (అక్షరాల పదివేల రూపాయలు) చెల్లించవలయును. ఉభయ దాతలకు ఒక రోజుకు ఉచిత వసతి, అయిదుగురికి భోజన వసతి, మహాప్రసాదములు ఏర్పాటు చేయబడును. ఆనాడు శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, శ్రీ అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, శ్రీ భ్రమరాంబాదేవికి ప్రత్యేక అలంకారము, సాయంకాలము శ్రీవార్లకు గ్రామోత్సవము, కళ్యాణము, పవళింపు సేవలు వారి గోత్ర నామములతో జరుపబడును. ఉభయము మొత్తము ఆంధ్రా బ్యాంకు శ్రీశైలం లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీశైలం ప్రాజెక్టు టౌన్‌షిప్‌మీద డిమాండు డ్రాఫ్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారి పేర తీసి పంపవచ్చును.

ఈ తొమ్మిది రోజులు దాదాపు ముప్పదిమంది ఋత్విక్కులచే శ్రీ భ్రమరాంబాదేవి ఆలయములో చండీయాగము, సత్కథా కాలక్షేపములు జరుపబడును.

లోక కళ్యాణార్థము జరుపబడు ఈ పవిత్ర కార్యక్రమములందు పాల్గొని శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము.

ఇట్లు,

**పోతిరెడ్డి నాగిరెడ్డి,**

కార్యనిర్వహణాధికారి.


## కుక్కల బండి

వారిమాటలకే వారికి నవ్వువచ్చి పకపకానవ్వారు.

"నేనొకప్రక్క ఏడుస్తూ ఉంటే, మీకు నవ్వుగా ఉందా?"

"నిన్ను చూసి, మేము నవ్వడంలేదమ్మా! మేము చేసేపనికి మాకే నవ్వువచ్చి నవ్వుతున్నాము." అంటూ, వెళ్ళిపోయారు.

శశి కళ్ళుతిరిగి పడిపోయింది, తననేస్తం వెళ్ళిపోయినందుకు.

తల్లి ముఖంమీద నీళ్ళు కొట్టింది.

ఇంట్లో పడుకోపెట్టింది.

"ప్రక్క యింటి మగవాళ్ళ నడిగింది, మ్యునిసిపాలిటీ వారినడిగి, కుక్కను తీసుకురమ్మని.

"ఇది బస్తీ కదా! మేము ఒకచోట నౌకరి చేస్తున్న వాళ్ళంకదా! మా డ్యూటీ వదిలిపెట్టి మేము ఎల్లా వెడతాము?" మీకుక్క కాదుకదా! మీకేమిటి!" అని వారడిగితే, మేమేమి సమాధానం చెబుతాము?" అని, వారు తప్పించుకున్నారు.

శశికి జ్వరం వచ్చింది.

ఒళ్ళు పేలిపోతోంది.

"కుక్క!" అని అరుస్తోంది.

"వస్తుందిలే!" అని, వెన్ను చరచి సమాధానం చెబుతోంది.

"రాదు!" అంది నిరాశగా!

"వస్తుంది- పడుకో!" అంటోంది, తల్లి.

"ఇప్పుడు తీసుకురా!" అంటోంది.

"నాన్నవచ్చి తీసుకువస్తారు" అంది, తల్లి.

"నాన్న ఎప్పుడువస్తారు?"

"ఇప్పుడేవస్తారు!"

కొద్దిసేపు పడుకుంది.

"నాన్నవచ్చారా?" అని, అడిగింది.

"రాలేదు, వస్తారు?"

"ఈ లోపల ఆ కుక్క చనిపోతుంది. నేనూ చచ్చిపోతాను" అన్నది, నిరాశగా!

"అల్లాంటి మాట అనకమ్మా!" అని, ధైర్యం చెబుతోంది, గ్రుడ్ల నీళ్ళు గ్రుడ్ల గ్రుక్కుకుంటూ.

జ్వరం పెట్లపేలగా ఉంది.

"అమ్మో!" అని, తల్లి డాక్టరు కోసం పరుగెత్తింది.

డాక్టరు వచ్చాడు.

"కుక్కలబండి! కుక్కలబండీ! నన్నుకూడా బండిలో త్రోసివేస్తున్నారు! యమదూతలు!" అని, అరిచింది. డాక్టరు, గుండె చూశాడు. టెంపరేచరు చూశాడు.

శశి మెడ వ్రేలాడవేసింది. వెంటనే చెమటలుపోసి ఒళ్ళు చల్లబడిపోయింది. నాడిచూశాడు, అందడంలేదు. పెదవి, విరిచి వెళ్ళిపోతూ ఉంటే, శశి తండ్రి వచ్చాడు.

"కుక్కలబండి- నా కూతురి ప్రాణం తీసింది!" అని, శశితల్లి విరుచుకుపడిపోయింది.

డాక్టర్ ఆమెకు వైద్యం ప్రారంభించాడు. □